నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
I పోటీపరీక్షల ప్రత్యేకం
బుధవారం 4 అక్టోబర్ 2023
గ్రూప్స్ ప్రత్యేకం
నిపుణ
నమస్తే తెలంగాణ
Telangana Today

# రాష్ట్రపతి.. అధికారాలు అలంకారప్రాయం

## రాష్ట్రపతి అధికారాలు

- ప్రకరణ 73 కేంద్ర ప్రభుత్వ కార్యనిర్వహణాధికార పరిధిని గురించి తెలుపుతుంది.
- 73(1) రాజ్యాంగంలోని నిబంధనలకు లోబడి కేంద్ర ప్రభుత్వ కార్యనిర్వహణాధికార పరిధి కింది విధంగా ఉంటుంది.
- ప్రకరణ 73(1) (ఎ) ప్రకారం పార్లమెంట్‌కు శాసనాధికార పరిధి ఎంత ఉంటుందో కేంద్ర ప్రభుత్వానికి అంతే కార్యనిర్వహణాధికార పరిధి ఉంటుంది.
- ప్రకరణ 73(1)(బి) ప్రకారం ఏదైనా ఒప్పందం లేక ఒడంబడిక కారణంగా కొన్ని అంశాలకు సంబంధించి శాసనాలను రూపొందించే అధికారం పార్లమెంట్‌తో పాటు రాష్ట్ర శాసనసభలకు కూడా ఉంది. ఉండవచ్చును. అలా రాష్ట్ర శాసనసభలకు కూడా శాసనాలను చేసే అధికారం ఉన్న అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి శాసనాలు చేసే అధికారం ఉండదు. కాని ఆ అంశాలపై శాసనాలను రూపొందించే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి సంక్రమింపజేస్తూ పార్లమెంట్ ఒక చట్టం చేస్తే ఆ అంశాలపై కూడా శాసనాలు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది.
- 73 (2) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన శాసనాలను రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉన్నప్పటికీ రాజ్యాంగం అమల్లోకి రాక పూర్వం ఆ రాష్ట్ర ప్రభుత్వం ఏ అధికారాలను కలిగి ఉన్నదో ఆ అధికారాలను కొనసాగించవచ్చు. అయితే అందుకు భిన్నంగా పార్లమెంట్ ఆదేశాలు జారీ చేయవచ్చు. ఆ అధికారాలను కేంద్ర ప్రభుత్వానికి సంక్రమింపజేయవచ్చు. ఇటువంటి సందర్భాల్లో పార్లమెంట్ చేసే శాసనమే చెల్లుబాటు అవుతుంది.

**ఉదా:** ఉమ్మడి జాబితాలోని అంశాలు



## కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ

- ప్రకరణ 77 భారత ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణను గురించి తెలుపుతుంది.
- ప్రకరణ 77(1) ప్రకారం భారత ప్రభుత్వానికి చెందిన కార్యనిర్వాహక కార్యకలాపాలన్ని రాష్ట్రపతి పేరుమీదుగానే జరిగినట్లు పరిగణించబడతాయి.

**ప్రకరణ 77(2) ప్రకారం**

- రాష్ట్రపతి పేరుమీద జారీ అయ్యే ఉత్తర్వులన్నీ ఏ విధంగా అధికారికంగా ధ్రువీకరించాలో రాష్ట్రపతి నిర్దేశిస్తారు.
- రాష్ట్రపతి జారీ చేయలేదనే పేరుతో అటువంటి ఉత్తర్వులు చెల్లనేరవని వాదన చేయరాదు

**ప్రకరణ 77(3) ప్రకారం**

- ప్రభుత్వ కార్యకలాపాలు మరింత సౌకర్యవంతంగా సాఫీగా జరిగేందుకు అవసరమైన నిబంధనలను రాష్ట్రపతి రూపొందిస్తారు.
- ప్రభుత్వ కార్యకలాపాలను మంత్రుల మధ్య పంపకం చేసేందుకు సంబంధించిన నిబంధనలను కూడా రాష్ట్రపతి రూపొందిస్తారు.

## రాష్ట్రపతి గవర్నర్లకు గల రక్షణలు

- ప్రకరణ 361 రాష్ట్రపతి, గవర్నర్లకు గల రక్షణల గురించి తెలియజేస్తుంది.
- ప్రకరణ 361(1) ప్రకారం భారత రాష్ట్రపతి రాష్ట్రాల గవర్నర్లు తమ అధికార విధుల నిర్వహణలో వ్యవహరించిన తీరుపై ఏ న్యాయస్థానంలోను జవాబుదారీ కారు.
- అయితే ప్రకరణ 61 ప్రకారం రాష్ట్రపతిపై అభిసంశన తీర్మానం ప్రవేశ పెట్టినప్పుడు మాత్రం పార్లమెంట్ నియమించిన ట్రిబ్యునల్/ న్యాయస్థానం అభిసంశన తీర్మానంలోని అభియోగానికి సంబంధించి రాష్ట్రపతి ప్రవర్తనను సమీక్షించవచ్చును అయితే కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా చట్టపరమైన చర్యలను తీసుకోవడానికి ఎవరైనా వ్యక్తికి గల హక్కులను ఈ ప్రకరణ భంగపరచదు.
- ప్రకరణ 361(2) ప్రకారం రాష్ట్రపతి లేదా గవర్నర్లు పదవిలో కొనసాగినంత కాలం వారిపై ఎటువంటి క్రిమినల్ కేసులను దాఖలు చేయరాదు. కొనసాగించకూడదు.
- ప్రకరణ 361(3) ప్రకారం రాష్ట్రపతి లేదా గవర్నర్లు పదవిలో ఉన్నంత కాలం వారిని అరెస్టు చేయడానికి లేదా జైలులో నిర్బంధించడానికి సంబంధించి ఎటువంటి ఉత్తర్వులను న్యాయస్థానాలు జారీ చేయకూడదు.
- ప్రకరణ 361(4) ప్రకారం రాష్ట్రపతి లేదా గవర్నర్ పదవిని చేపట్టకముందు లేదా చేపట్టిన తర్వాత వారు వ్యక్తిగతంగా చేపట్టిన చర్యలపై రాష్ట్రపతి/ గవర్నర్ పదవిలో ఉన్నంత కాలం వారిపై ముందస్తు నోటీసులు దాఖలు చేయడానికి 2 నెలలు ముందుగా రాష్ట్రపతికి/ గవర్నర్‌కు నోటీసు ఇవ్వాలి.

## రాష్ట్రపతి అధికారాలు- విధులు

- రాష్ట్రపతి భారతదేశానికి ప్రధాన కార్యనిర్వాహణాధిపతి. 53వ ప్రకరణ ప్రకారం కేంద్ర కార్యనిర్వహణాధికారం రాష్ట్రపతికే ఉంటుంది. అతడు ఈ అధికారాలను రాజ్యాంగం ప్రకారం స్వయంగాగానీ, తన కింది అధికారుల ద్వారా గాని నిర్వహిస్తాడు. రాష్ట్రపతి నిర్వహించే సమస్త అధికారాలు కార్య నిర్వహణాధికారం అనే భావనలోనే ఉంటాయని జె.సి.జోహారి పేర్కొన్నారు. అంటే సాధారణంగా చర్చించే వివిధ రకాలైన కార్యనిర్వాహక, శాసన, ఆర్థిక, న్యాయాధికారాల కార్యనిర్వహణాధికార అధికారం అనే భావనలోనే ఉంటాయని పేర్కొనవచ్చు.
- రాజ్యాంగంలో ఎక్కడ రాష్ట్రపతి అధికారాలను వివిధ రకాలుగా వర్గీకరించడం జరగలేదు. కాని సౌలభ్యం కోసం రాష్ట్రపతి అధికారాలను కింది విధంగా విభజించవచ్చు.

1) సాధారణ అధికారాలు
2) అసాధారణ అధికారాలు

- సాధారణ అధికారాలు: సాధారణ సమయాల్లో రాష్ట్రపతి నిర్వహించే విధులను సాధారణ అధికారాలు అని చెప్పవచ్చు. వీటిని ఈ కింది విధంగా వివరించవచ్చు.

కార్యనిర్వహణాధికారాలు
శాసనాధికారాలు
ఆర్థికాధికారాలు
న్యాయాధికారాలు
సైనికాధికారాలు
దౌత్యపరమైన అధికారాలు
విచక్షణాధికారాలు

## కార్యనిర్వహణాధికారాలు

- రాజ్యాంగంలోని 53, 74, 77, 78 ప్రకరణలు రాష్ట్రపతి కార్యనిర్వహణాధికారాలను వివరిస్తాయి.
- ప్రకరణ 53 ప్రకారం రాజ్యాంగం తనకు ఇచ్చిన కార్యనిర్వహణాధికారాలను రాష్ట్రపతి స్వయంగా గాని తన కింది అధికారుల ద్వారా గాని నిర్వహిస్తాడు.
- ప్రకరణ 74(1) ప్రకారం రాష్ట్రపతి ప్రధాన మంత్రి అధ్యక్షతన మంత్రి మండలి సలహా సహకారాలతో విధులను నిర్వహిస్తాడు.
- ప్రకరణ 77 ప్రకారం కేంద్ర ప్రభుత్వ కార్యనిర్వహక అధికారాలన్ని రాష్ట్రపతి పేరు మీదుగా జరగాలి.
- ప్రకరణ 78 ప్రకారం కేంద్ర మంత్రి మండలి చేసిన అన్ని నిర్ణయాలను ప్రధానమంత్రి రాష్ట్రపతికి తెలియజేయాలి.
- రాష్ట్రపతి తన కార్యనిర్వహణాధికారాలను నిర్వహించడానికి అనేక నియామకాలు చేస్తారు. అవి
- మంత్రిమండలి నియామకం – ప్రకరణ 75
- ప్రధానమంత్రి నియామకం – ప్రకరణ 75(1)
- అటార్నీ జనరల్ నియామకం– ప్రకరణ 76(1)
- ప్రకరణ 78 ప్రకారం కేంద్ర మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాల సమాచారాన్ని తెలుసుకునే హక్కు రాష్ట్రపతికి ఉంది.
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తుల నియామకం – ప్రకరణ 124
- కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నియామకం –ప్రకరణ 148
- రాష్ట్ర గవర్నర్ల నియామకం ప్రకరణ 155
- రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తుల నియామకం – ప్రకరణ 217
- కేంద్ర పాలిత ప్రాంతాల కమిషనర్ల నియామకం ప్రకరణ 239
- లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను నామినేట్ చేయడం ప్రకరణ 221
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్షుడు సభ్యుల నియామకం ప్రకరణ 316
- ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎలక్షన్ కమిషన్ సభ్యుల నియామకం ప్రకరణ 338 ప్రకరణ 338, ప్రకరణ 338(A)
- వెనుకబడిన తరగతుల వారి పరిస్థితుల అధ్యయనానికి సంబంధించి పరిశీలన జరపడానికి రాష్ట్రపతి ఒక కమిషన్‌ను నియమించవచ్చు– ప్రకరణ 340
- భాషాపరమైన మైనారిటీ వర్గాల రక్షణ కోసం ఒక ప్రత్యేకాధికారిని రాష్ట్రపతి నియమించవచ్చును–ప్రకరణ 350(B)
- వివిధ దేశాల్లో భారత రాయబారులను దౌత్యవేత్తలుగా నియమిస్తారు. ఇంకా పార్లమెంట్ సంయుక్త సమావేశానికి అఖిల భారత సర్వీసులకు చెందిన ఉద్యోగుల నియామకానికి సంబంధించిన నియమ నిబంధనలను రాష్ట్రపతి రూపొందిస్తారు.

## శాసనాధికారాలు

- ప్రకరణ 79 ప్రకారం రాష్ట్రపతి పార్లమెంట్‌లో అంతర్భాగం
- పార్లమెంట్‌లో ఉభయ సభలను సమావేశపరచడానికి ప్రొరోగ్ చేయడానికి రాష్ట్రపతికి అధికారం ఉంది. ప్రధానమంత్రి సలహామేరకు లోక్‌సభను కాలవ్యవధి పూర్తికాకముందే లోక్‌సభను రద్దు చేసి, మళ్లీ కొత్తలోక్‌సభకు రాష్ట్రపతి ఎన్నికలు జరిపిస్తారు. పార్లమెంట్ ఉభయసభలను సంవత్సరానికి కనీసం రెండుసార్లు సమావేశపరుస్తారు. ప్రకరణ 86 ప్రకారం ఆయా పార్లమెంట్ ఉభయ సభలను విడిగా ఉన్నప్పుడుగాని, సంయుక్త సమావేశంలో ఉన్నప్పుడు గాని వాటిని ఉద్దేశించి ప్రసంగించవచ్చు.
- రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ (రాష్ట్రాల సరిహద్దులను మార్చడం, కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేయడం, రాష్ట్రాల పేర్లు మార్చడం మొదలైనవి)కు సంబంధించిన పార్లమెంట్ బిల్లులకు పూర్వానుమతి ఇవ్వడం – ప్రకరణ 3
- రాజ్యసభకు 12 మంది వివిధ అంశాల్లో నిష్ణాతులను నామినేట్ చేయడం– ప్రకరణ 80(3)
- లోక్‌సభ ద్రవ్యబిల్లును రాష్ట్రపతి పూర్వానుమతితోనే ప్రవేశ పెడతారు – ప్రకరణ 117
- పార్లమెంట్ ఉభయ సభలను సమావేశ పరచడం– ప్రకరణ 85(1)
- ఏ సభ సమావేశాన్నైనా వాయిదా వేయవచ్చును ప్రకరణ 85(2) (ఎ)
- సాధారణ ఎన్నికలు జరిగిన తర్వాత లోక్‌సభ మొదటిసారిగా సమావేశమైనపుడు ప్రతి సంవత్సరం ఉభయ సభలు మొదటిసారి ఉమ్మడిగా సమావేశమైనప్పుడు రాష్ట్రపతి ప్రత్యేక ప్రసంగం చేస్తారు – ప్రకరణ 87
- రాజ్యసభ లోక్‌సభ సమావేశాలు నిర్వహించడానికి సభాధ్యక్షులు లేనపుడు తాత్కాలిక సభాధ్యక్షులను నియమించడం – ప్రకరణ 9(1), 95(1)
- పార్లమెంట్ సభ్యుల అనర్హతను నిర్ణయించడం ప్రకరణ – 103
- పార్లమెంట్ ఉభయ సభల మధ్య ప్రతిష్టంభన ఏర్పడితే దాన్ని పరిష్కరించడానికి సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయడం– ప్రకరణ 108
- పార్లమెంట్ ఆమోదించిన బిల్లు, చట్టాలుగా మారడానికి ఆమోదం తెలపడం – ప్రకరణ 111
- పార్లమెంట్ సమావేశంలో లేనపుడు ఆర్డినెన్స్‌లను జారీ చేయడం – ప్రకరణ 123
- కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆర్థిక సంఘం నివేదికలను పార్లమెంట్ పరిశీలనకు పంపడం– ప్రకరణ 151(1), 323(1), 281
- రాష్ట్ర గవర్నర్ తనకు పంపిన రాష్ట్ర బిల్లులను ఆమోదించడం లేదా తిరస్కరించడం లేదా పునః పరిశీలన కోసం రాష్ట్ర శాసనసభకు పంపమని గవర్నర్‌ను కోరవచ్చు. అయితే ఆర్థిక బిల్లులను ఆమోదించవచ్చు కానీ తిస్కరించకూడదు – ప్రకరణ 201
- లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్‌లను నామినేట్ చేయడం –ప్రకరణ 331
- రాజ్యాంగ సవరణ బిల్లులకు ఆమోద ముద్ర వేయడం – ప్రకరణ 368

## రాష్ట్రపతి పూర్వానుమతితో ప్రవేశ పెట్టవలసిన బిల్లులు

- కొత్త రాష్ట్రాల ఏర్పాటు, రాష్ట్రాల విస్తీర్ణాలను, సరిహద్దులను, పేర్లను మార్చడానికి సంబంధించినవి– ప్రకరణ –3
- ద్రవ్యబిల్లు –ప్రకరణ 110లో పేర్కొన్న సబ్‌ క్లాజ్ 1(ఎ) నుంచి 1(ఎఫ్) వరకు సబ్‌క్లాజ్‌లో పేర్కొన్న వాటికి సంబంధించినవి ప్రకరణ –117(1)
- ఒక ఆర్థిక సంబంధమైన బిల్లు ఆమోదించి అమలు చేసేటప్పుడు సంచితనిధి నుంచి ఖర్చు చేయవలసి వచ్చినచో ఆ బిల్లులు ప్రకరణ 11(3)
- కేంద్ర బడ్జెట్ ప్రకరణ 112, ప్రకరణ 348లో పేర్కొన్న సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో పార్లమెంట్ రాష్ట్ర శాసనసభల్లో ప్రవేశ పెట్టే ప్రొసీడింగ్స్, బిల్లులు, సవరణల్లో ఉపయోగించే భాషకు సంబంధించిన బిల్లులు (ప్రకరణ 349)

**రాష్ట్రపతి– ఆర్డినెన్స్ జారీచేసే అధికారం :**

- రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీచేసే అధికారం శాసన అధికారాల్లో అంతర్భాగం. ప్రకరణ 123 ప్రకారం పార్లమెంట్ ఉభయసభలు సమావేశంలో లేనప్పుడు అత్యవసరంగా చట్టం చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే రాష్ట్రపతి ఆర్డినెన్స్ రూపంలో చట్టాలు చేస్తారు. ప్రధాన మంత్రి, మంత్రి మండలి సలహా మేరకే ఆర్డినెన్స్‌ను జారీచేస్తారు. ఆ విధంగా జారీ చేసిన ఆర్డినెన్స్‌ను పార్లమెంట్ తిరిగి సమావేశమైన 6 వారాల లోపల ఆమోదించాలి. పార్లమెంట్ ఆమోదించిన తర్వాత ఆర్డినెన్స్ సాధారణ చట్టం అవుతుంది. లేదంటే రద్దవుతుంది. రాష్ట్రపతి మరొక ఆదేశం ద్వారా ఆర్డినెన్స్‌ను ఎప్పుడైనా రద్దు చేయవచ్చు.
- రాష్ట్రపతికి ఉన్న ఆర్డినెన్స్ జారీచేసే అధికారం పార్లమెంట్ శాసనాధికారంతో సమానంగా ఉంటుంది. అంటే పార్లమెంట్ ఏ జాబితాలో అంశాలపై చట్టాలు చేస్తుందో జాబితాల్లోను రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీచేయవచ్చు. అయితే పార్లమెంట్ శాసనాధికారానికి ప్రత్యామ్నాయం, సమాంతరం కాదు. సహసంబంధ అధికారమే బ్యాంకుల జాతీయీకరణకు సంబంధించిన కోపర్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (1970) లో సుప్రీంకోర్టు రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీచేసే అధికారం గురించి తీర్పు వెలువరిస్తూ దురుద్దేశ కారణాలతో చేసిన ఆర్డినెన్స్‌ను న్యాయస్థానంలో ప్రయత్నించవచ్చునని పేర్కొంది. అంటే ఆర్డినెన్స్ న్యాయసమీక్షకు గురవుతుంది.
- డి.సి.వాద్వా వర్సెస్ బీహార్ కేసు(1987) లో ఆర్డినెన్స్ జారీ చేసే అధికారంపై సమగ్రమైన విస్తృతమైన తీర్పును వెలువరించింది. ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేసిన తర్వాత అందులో మార్పులు, చేర్పులు చేయకుండా యథాతథంగా దాన్ని కొనసాగిస్తూ మరొక ఆర్డినెన్స్‌ను జారీచేయడం రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్య ప్రక్రియకు విరుద్ధమని అది రాజ్యాంగంపై దాడిగా పేర్కొంది. షంషేర్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసుల (1974)లో కూడా ఆర్డినెన్స్‌లు జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది.